అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయినపల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, ధర్మారం, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు: 7702866885, 9059324231



ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :472 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ మంగళవారం 16 డిసెంబర్ 2025


## ఆయన గళం సంగీత దర్శకులకు ఒక అక్షయపాత్ర

**-ఎస్పీ బాలుకు అసలైన నివాళి అదే: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు-హైదరాబాద్ రవీంద్రభారతిలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహావిష్కరణ**

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు -బాలు కేవలం గాయకుడే కాదు, బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడిన వైనం**

**-మన భాషా సంస్కృతులను కాపాడుకోవడమే ఆయనకు నిజమైన నివాళి అని పిలుపు**

గాన గంధర్వుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కాంస్య విగ్రహాన్ని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సోమవారం ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఎస్పీబీతో తనకున్న అనుబంధాన్ని, ఆయన గొప్పతనాన్ని స్మరించుకున్నారు. అశేష ప్రజల అభిమానాన్ని పొందిన గొప్ప వ్యక్తి విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, బాలసుబ్రహ్మణ్యం కేవలం స్వర సార్వభౌముడు మాత్రమే కాదని, ఆయన గొప్ప సంస్కారవంతుడని, నిరాడంబరుడని కొనియాడారు. ఆయన గాత్రంలో నవరసాలు నాట్యం చేసేవని, ఆయన ఆలపించిన ప్రతీ పాట భావ జలపాతమని అభివర్ణించారు. "సంగీత దర్శకులు, గేయ రచయితలు ఏది కోరుకుంటే అది పలికించే ఒక అక్షయపాత్ర ఆయన గళం. ఎంతో మంది నటుల నటనా శైలికి, వారి హావభావాలకు అనుగుణంగా గాత్రధర్మాన్ని మార్చుకుని పాడటం ఆయనకు మాత్రమే సాధ్యమైంది" అని ప్రశంసించారు. బాలు కేవలం గాయకుడిగానే కాకుండా, డబ్బింగ్ కళాకారుడిగా, నటుడిగా, మార్గదర్శిగా తన బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించారని వెంకయ్యనాయుడు గుర్తుచేశారు. ఆయనలో ఒక గొప్ప వ్యక్తిత్వ వికాస నిపుణుడు ఉన్నారని, 'పాడుతా తీయగా' వంటి కార్యక్రమాల్లో చిన్నారులను ఆయన ప్రోత్సహించిన తీరు అద్భుతమని కొనియాడారు. కేవలం సంగీత పాఠాలే కాకుండా, వారికి జీవిత సత్యాలను బోధిస్తూ, వారిలో సంస్కార బీజాలు నాటేందుకు ప్రయత్నించారని వివరించారు. చిన్నారులకు ఆయన చూపిన మార్గదర్శనం, పెద్దల పట్ల ఆయన చూపిన గౌరవం నేటి తరానికి ఆదర్శనీయమని వెంకయ్యనాయుడు అన్నారు. ఎస్పీబీ భౌతికంగా మన మధ్య



లేకపోయినా, ఆయన పాటల రూపంలో చిరస్థాయిగా నిలిచి ఉంటారని పేర్కొన్నారు. మన భాషా సంస్కృతులను పరిరక్షించుకోవడమే మనం ఎస్పీబీకి ఇచ్చే నిజమైన, సార్థకమైన నివాళి అవుతుందని ఆయన పిలుపునిచ్చారు. ఈ గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక శాఖను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## 2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం: కవిత

**-జాగృతిని రాజకీయ పార్టీగా మార్చే దిశగా సంకేతాలు**

**-గ్రామస్థాయిలో జాగృతి కమిటీలు ఏర్పాటు చేస్తామన్న కవిత**

**-కొత్త పార్టీ పేరుపై నెటిజన్ ప్రశ్నకు ఆసక్తికర సమాధానం**

జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేశారు. 2029లో జరిగే ఎన్నికల్లో తాను కచ్చితంగా పోటీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఎక్స్ వేదికగా ఆమె నెటిజన్లతో 'ఆస్క్ కవిత' పేరుతో క్వశ్చన్ అవర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు ఓపికగా సమాధానాలిచ్చారు. ఈ సందర్భంగా ఓ నెటిజన్.. "మీ కొత్త పార్టీ పేరు ఏంటి?" అని ప్రశ్నించగా, "ఎలా ఉండాలో మీరే చెప్పండి" అంటూ కవిత సమాధానమిచ్చారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించాయి. త్వరలోనే జాగృతి సంస్థ కార్యకలాపాలను గ్రామస్థాయి వరకు విస్తరిస్తామని, ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. జాగృతి సంస్థ ద్వారానే ఎన్నికల బరిలో నిలవబోతున్నట్లు పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. 2047 నాటికి దేశ



ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందించడమే తన జీవిత లక్ష్యమని కవిత పునరుద్ఘాటించారు. ఇదే తన విజన్, మిషన్ అని ఆమె పేర్కొన్నారు. కవిత తాజా ప్రకటనతో ఆమె భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై చర్చ మొదలైంది.

## కేంద్రం నిర్ణయం రాష్ట్రాలను,పేదలను శిక్షించే విధంగా ఉంది

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును 'వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్'గా మార్చాలనే ప్రతిపాదనపై తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క స్పందించారు. ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని ఆమె ఆరోపించారు. పథకం పేరు మార్చడమే కాకుండా, దాని స్ఫూర్తిని, అమలు విధానాన్ని కూడా మార్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంత పేదలకు ఉపాధి భరోసా కల్పించాలన్న మహాత్మాగాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆమె అన్నారు. ఈ నిర్ణయం పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉందని ఆమె తీవ్రంగా విమర్శించారు. గతంలో ఈ పథకానికి వంద శాతం నిధులను సమకూర్చి అమలు చేసిన కేంద్రం, ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమని ఆమె పేర్కొన్నారు. ఈ నిర్ణయం రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఆమె అన్నారు. పథకం పేరు నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలు, విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని ఆమె అన్నారు. మోదీ ప్రభుత్వానికి మొదటి నుంచి ఈ పథకం పట్ల వ్యతిరేకత ఉందని, అందుకే దశలవారీగా ఈ పథకాన్ని బలహీనపరిచే కుట్రలకు తెరలేపారని ఆమె ఆరోపించారు.



## వాజ్‌పేయి స్ఫూర్తితోనే మోదీ ప్రధానిగా ఎదిగారు: సత్యకుమార్

**-నమ్మిన సిద్ధాంతాల కోసం నిలబడిన నేత వాజ్‌పేయి అని సత్యకుమార్ కితాబు**

**-మోదీ పాలనలో దేశంలో పెద్ద ఉగ్రదాడులు లేవని వ్యాఖ్య**

**-విశాఖ, అమరావతిలో త్వరలో మెట్రో రైలు ప్రాజెక్టులు వస్తాయన్న మంత్రి**

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని స్ఫూర్తిగా తీసుకునే ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని పాలిస్తున్నారని రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. వాజ్‌పేయి వ్యక్తిత్వం, ఆలోచనా విధానం, పాలనా శైలి మోదీకి ఆదర్శంగా నిలిచాయని తెలిపారు. నెల్లూరులో జరిగిన 'అటల్ మోదీ సుపరిపాలన యాత్ర' సభలో ఆయన ప్రసంగించారు. వాజ్‌పేయిని అత్యంత దగ్గరగా చూసిన వ్యక్తిగా ఆయన గొప్పతనాన్ని అర్థంచేసుకున్నానని సత్యకుమార్ చెప్పారు. 63 ఏళ్ల పాటు ప్రతిపక్షంలో ఉన్నా, బీజేపీ కేవలం రెండు సీట్లు గెలిచినప్పుడు కూడా ఆయన మనోస్థైర్యం కోల్పోలేదని గుర్తుచేశారు. "అపజయాన్ని అంగీకరించను, కాలం రాసిన రాతను మారుస్తా" అంటూ కవిత్వం ద్వారా ఆయన చూపిన ఆత్మవిశ్వాసమే బీజేపీకి కొత్త మార్గం వేసిందని తెలిపారు. వాజ్‌పేయి వేసిన బాటలోనే నరేంద్ర మోదీ వంటి ఎందరో నేతలు ఎదిగారని, ఆయన స్ఫూర్తితోనే మోదీ దేశ ప్రధాని అయ్యారని సత్యకుమార్ కొనియాడారు. మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లోనూ ప్రగతి సాధిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక విషయాన్ని వెల్లడించారు. త్వరలోనే విశాఖపట్నం,



అమరావతిలో మెట్రో రైలు ప్రాజెక్టులు రానున్నాయని మంత్రి ప్రకటించారు. రక్షణ, వ్యవసాయ రంగాల్లో వాజ్‌పేయి నాటిన విత్తనాలే నేడు ఫలాలు ఇస్తున్నాయని చెప్పారు. పాకిస్థాన్‌కు స్నేహహస్తం అందించినా కుట్రలు ఆపకపోవడంతో సమరానికి సిద్ధమై బుద్ధి చెప్పారని గుర్తుచేశారు. గడచిన 11 ఏళ్ల మోదీ పాలనలో దేశంలో ఒక్క పెద్ద ఉగ్రదాడి కూడా జరగలేదని, సర్జికల్ స్ట్రైక్స్‌తో భారత్ తన సత్తా చాటిందని తెలిపారు.

## అడ్డదారిలో గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు కాలం చెల్లిందని పల్లె ప్రజలు ఓటుతో తేల్చిచెప్పారు: కేటీఆర్

**-రెండో దశ పంచాయతీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ హర్షం-రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు**

**-గ్యారెంటీల అమలులో వైఫల్యమే కాంగ్రెస్ ఓటమికి కారణమన్న కేటీఆర్ -మంత్రులు, ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ ఓడిపోయిందని వ్యాఖ్య**

**-రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు పరాభవం తప్పదని జోస్యం**

రెండో దశ పంచాయతీ ఎన్నికల ఫలితాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచక పాలనకు చెంపపెట్టు లాంటివని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అడ్డదారిలో గద్దెనెక్కిందని, ఇప్పుడు ఆ పార్టీకి రాష్ట్రంలో కాలం చెల్లిందని పల్లె ప్రజలు తమ ఓటు ద్వారా స్పష్టమైన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. రెండో దశ పంచాయతీ ఎన్నికల్లో అద్వితీయ ఫలితాలు సాధించిన బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో స్పందిస్తూ... ప్రభుత్వ పెద్దలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీ కోటలు బీటలు వారడం రాష్ట్రంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రానికి నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో సైతం బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు సత్తా చాటారని, ఇందుకు కృషి చేసిన పార్టీ నేతలు, కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రేవంత్ రెడ్డి రెండేళ్ల పరిపాలనా వైఫల్యాలు, గ్యారెంటీల అమలులో చేసిన ఘోరమైన మోసాలే కాంగ్రెస్ పార్టీకి ఉరితాళ్లుగా మారాయని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఈ వైఫల్యాలే ఆ పార్టీని ప్రజాక్షేత్రంలో కూకటివేళ్లతో పెకిలిస్తున్నాయని ఉద్ఘాటించారు.

గతంలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార పక్షం ఏకపక్షంగా విజయాలు సాధించిందని, కానీ నేడు కాంగ్రెస్ కనీసం సగం పంచాయతీలను కూడా గెలవలేకపోయిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇది అధికార పార్టీపై పల్లెల్లో పెల్లుబుకుతున్న ప్రజాగ్రహానికి స్పష్టమైన సంకేతమని వివరించారు. పార్టీ గుర్తు లేని ఎన్నికల్లోనే పరిస్థితి ఇలా ఉంటే, ఇక పార్టీ గుర్తుపై జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఇంతకన్నా ఘోర పరాభవం తప్పదని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ అభయహస్తం కాదని, అదొక రిక్త హస్తమని రెండేళ్ల పాలనలోనే తేలిపోయిందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నాటికి రేవంత్ అసమర్థ పాలనలో అధికార పార్టీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి తెలంగాణను విడిపించే పోరాటంలో తమకు అండగా నిలుస్తున్న ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనాలు తెలుపుతున్నట్లు చెప్పారు.



కష్టకాలంలో పార్టీ వెన్నంటి నిలిచిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, వారి ఉజ్వల రాజకీయ భవిష్యత్తుకు పార్టీ బంగారు బాటలు వేస్తుందని కేటీఆర్ హామీ ఇచ్చారు.

# లూటి చేయడానికి రావడం లేదు డ్యూటీ చేయడానికి వస్తున్నాను ఆశీర్వదించండి.

**-కత్తెర గుర్తుపై ఓటు వేసి గ్రామ అభివృద్ధిని స్వాగతించాలన్నారు. -కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా సత్తు హేమలత వెంకటరెడ్డి.**







అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

తులేకలాన్ గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా కత్తెర గుర్తుపై ఓటు వేసి గ్రామ అభివృద్ధిని స్వాగతించాలని సత్తు హేమలత వెంకటరెడ్డి గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రచారం చేశారు. గ్రామ మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని సత్తు హేమలత కు ఓటు వేయాలని తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా సత్తు హేమలత వెంకటరెడ్డి గ్రామ ప్రజలు తమ విలువైన ఓటును కత్తెర గుర్తుపై ఓటు వేసి గ్రామ అభివృద్ధిని స్వాగతించాలన్నారు. బుధవారం జరిగే ఎన్నికల సంగ్రామంలో పిలిస్తే పలికే వ్యక్తిగా అందరికీ అందుబాటులో ఉంది ప్రజాసేవ చేయాలనుకుని మీ ముందుకు వచ్చాను. మీ గ్రామ బిడ్డగా ఆశీర్వదించండి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది నియోజకవర్గంలో మల్ రెడ్డి రంగారెడ్డి ఎమ్మెల్యేగా అందుబాటులో ఉన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మీ ముందుకు అభివృద్ధి చేయడానికి వస్తున్నాను అన్నారు. కొంతమంది వ్యక్తులు గ్రామాన్ని లూటీ చేయడానికి ఓట్లు అడగడానికి వస్తున్నారు, నేను డ్యూటీ చేయడానికి రాలేదు డ్యూటీ చేయడానికి వచ్చాను.

**కాంగ్రెస్ పార్టీ తరఫున ఇప్పటివరకు చేసిన సేవలు.**

గ్రామంలో అర్హులైన 54 మందికి నూతన రేషన్ కార్డులు అందించాము, ఇందులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు 45 మంజూరు చేశాం, సీఎం రిలీఫ్ ఫండ్ నుండి 50 మంది వరకు లబ్ది పొందారు, ఎన్ఓసి ద్వారా పది లక్షల వరకు లబ్ది పొందడం జరిగింది, సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ అభివృద్ధికి 90 లక్షలు ఖర్చు చేశాం, 50 లక్షలతో గ్రంథాలయం అంగన్వాడీ నిర్మాణం, ఇందిరమ్మ భరోసా ద్వారా 6,000/- రూపాయలు చొప్పున 54 మందికి అందించడం జరిగింది.

**సర్పంచ్ గా గెలిస్తే నేను చేసే అభివృద్ధి పనులు.**

గ్రామంలో ఇళ్ల స్థలాలు లేని పేదవారికి ప్రతి ఒక్కరికి 60 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు ఇప్పిచ్చి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించడం, రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లలో 70 మందికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తాం, గ్రామంలో నూతన హెల్త్ సెంటర్ ఏర్పాటు, నూతన వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం, చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్నాం ఇకపై కూడా అందిస్తాం, ఆడపిల్లల పెళ్లిలకు ఆర్థిక సహాయం, నూతనంగా పాఠశాల భవన నిర్మాణం, గ్రామంలో ప్రతి వీధికి సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ ఏర్పాటు, రామాలయం నూతన నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అన్నారు.

# సింగన్నగూడ గ్రామాన్ని జిల్లాలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

## -గ్రామ సర్పంచ్ నాగరాణి స్వామి గౌడ్





అక్షర విజేత గజ్వేల్:

కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులు బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పథకాలు ప్రజలకు అందాయని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలు ప్రజలకు అందించడంలో విఫలమయ్యారని సర్పంచ్ నాగరాణి స్వామి గౌడ్ అన్నారు.సిద్దిపేట జిల్లా సింగన్నగూడ గ్రామంలో గ్రామ సర్పంచ్ నాగరాణి స్వామి గౌడ్ ని కొక్కండ గ్రామ సర్పంచ్ విజేత వాసుదేవ్ గౌడ్ వారి పాలక వర్గం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సింగన్నగూడ గ్రామ సర్పంచ్ నాగరాణి స్వామి గౌడ్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని,గ్రామ ప్రజల సమస్యలకై ఎల్లప్పుడు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తానని గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో సింగన్నగూడ గ్రామాన్ని ములుగు మండలంలో నెంబర్ వన్ గా అభివృద్ధి చేస్తానని తెలిపారు. నన్ను సర్పంచ్ గా గెలిపించిన సింగన్నగూడ గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డి చరణ్ రాజ్, వార్డు మెంబర్లు అన్నం గల శ్రీకాంత్, ఎలిగేటి నాగరాజు, తాళ్ల నరేష్, బయ్యారం రాజు,మన్నె స్వామి, బత్తుల పోచయ్య, బొర్ర ప్రవీణ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా

**గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు- గ్రామ సర్పంచ్ ముత్యం రెడ్డి**



అక్షర విజేత గజ్వేల్ :

గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి, గ్రామ ప్రజల సమస్యల పై నిరంతరం కృషి చేస్తున్న నన్ను గ్రామ సర్పంచ్ గా ఎన్నుకున్న తునికి బొల్లారం గ్రామ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని గ్రామ సర్పంచ్ ముత్యం రెడ్డి తెలిపారు. సిద్దిపేట జిల్లా తునకి బొల్లారం గ్రామ సర్పంచ్ అభ్యర్థికి ముగ్గురు అభ్యర్థులు పోటీ పడగా అందులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నన్ను భారీ మెజార్టీతో గ్రామ ప్రజలు గెలిపించారని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ తీరుస్తానని గ్రామ ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన నిరంతరం అందుబాటులో ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి అధిక నిధులు మంజూరు చేసుకుని గ్రామాన్ని మండలంలోనే నెంబర్ వన్ గా అభివృద్ధి చేస్తానని తెలిపారు. నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# తలవంచి సమస్యలను వింటా తల ఎత్తుకొని చూసేలా అభివృద్ధి చేస్తా.

**ఉంగరం గుర్తుపై వేసి గ్రామ అభివృద్ధిని స్వాగతించండి.**

**ఆరుట్ల సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మానుపాటి అనిత వెంకటేష్.**





అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఆరుట్ల అభివృద్ధి కోసం తలవంచి మీ సమస్యలు వింటాం తల ఎత్తుకునేలా పనిచేస్తాం అని ఆరుట్ల సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మానుపాటి అనిత వెంకటేష్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మానుపాటి అనిత వెంకటేష్ గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి గ్రామ అభివృద్ధిని స్వాగతించాలని ఆరుట్ల గ్రామ ప్రజలను కోరారు. గతంలో 8వ వార్డు సభ్యునిగా నన్ను ఎన్నుకొని స్వాగతించారు. అదే నమ్మకంతో నేడు మీ ముందుకి సర్పంచ్ అభ్యర్థిగా వస్తున్నాను. నీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధికి నేను కృషి చేస్తాను అన్నారు. బుధవారం జరిగే ఎన్నికల సంగ్రామంలో ఆరుట్ల గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలో చేసిన అభివృద్ధి పనులు.**

గతంలో వెంకటేశ్వర కాలనీ త్రాగునీటి సమస్య అధికంగా ఉండేది ఈ సమస్యను పరిష్కరించడం జరిగింది, గ్రామంలో 53 మందికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాం, ఎమ్మెల్యే ద్వారా 50 లక్షల రూపాయలతో కూరగాయల మార్కెట్ నిర్మాణం, వెంకటేశ్వర కాలనీకి సిసి రోడ్డు 50 లక్షల రూపాయలు నిర్మాణం, 10 లక్షల రూపాయలతో బీసీ కమిటీ హాల్, ఎస్టీ కమిటీ హాల్ నిర్మాణం, గ్రామంలో అర్హులందరికీ రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో 50 లక్షల వ్యయంతో నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణం జరుగుతుంది.

**సర్పంచ్ గా గెలిచిన తర్వాత చేసే అభివృద్ధి పనులు.**

గ్రామంలో మేజర్ సమస్యగా మా దృష్టికి వచ్చిన గ్రామపంచాయతీ బస్ స్టాప్ వద్ద మూత్రశాలల నిర్మాణం వెంటనే చేస్తాం, మిషన్ భగీరథ నీరు గ్రామానికి సరిగా అందకపోవడంతో వల్ల త్రాగునీటి సమస్య పరిష్కారానికి గ్రామంలో బోర్లు వేసి అందించడం జరుగుతుంది. గ్రామంలో ప్రతి వీధికి సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు, గ్రామంలో యువత క్రీడారంగంలో రాణించడానికి క్రికెట్ గ్రౌండ్ తో పాటు మినీ స్టేడియం నిర్మాణం ఏర్పాటు చేస్తాం, బుగ్గ తండా నుండి ఎల్లమ్మ తండా వరకు రోడ్డు నిర్మాణ పనులు, గ్రామంలో ఇండ్ల నిర్మాణంలో సెట్ బ్యాక్ లేకపోవడంతో వాహనాల రాకపోకకు చాలా ఇబ్బందులు ఎదురవుతున్న తరుణంలో నూతనంగా ఇల్లు కట్టుకునే వారు పంచాయతీ సూచనల మేరకు సెట్ బ్యాక్ తీసుకొని నిర్మాణం చేపట్టే విధంగా ఆదేశాలు జారీ చేస్తాం, వార్డుల వారిగా నూతన కమిటీలు వేసి గ్రామ సమస్యలను ప్రజలు వాట్సప్ గ్రూపులలో తెలిపే విధంగా అవకాశమిచ్చి కమిటీలతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామ అభివృద్ధికి నూతన ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి చేస్తాం అన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాను

**- గ్రామ సర్పంచ్ విజేత వాసుదేవ్ గౌడ్**



అక్షర విజేత గజ్వేల్:

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆరు గ్యారంటీల హామీలు ప్రజలకు అందాయని,నన్ను కొక్కొండ గ్రామ సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని సర్పంచ్ విజేత వాసుదేవ్ గౌడ్ అన్నారు.సిద్దిపేట జిల్లా కొక్కండ గ్రామంలో సర్పంచ్ పదవికి బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ పోటీ పడగా గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజేత వాసుదేవ్ గౌడ్ ని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజేత వాసుదేవ్ గౌడ్ ని గ్రామ సర్పంచ్ గా గెలిపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని,కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలు ఆకర్షితులై స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించారని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి అధిక నిధులు మంజూరు చేసుకుని గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ములుగు మండలం లోని కొక్కొండ గ్రామాన్ని నెంబర్ వన్ గా తీర్చి దిద్దుతానని తెలిపారు.గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ సమస్యల పై పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.కొక్కొండ గ్రామ సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొల్లు జ్యోతి బాబు,వార్డు మెంబర్లు గోదా అర్జున్,గొల్ల జయమ్మ,పుట్టి విక్రమ్,తలారి కృష్ణవేణి మల్లేష్,బుల్లు స్వప్న స్వామి,బంగ్లా నవీన్,మారడి ప్రభాకర్,బద్రి భరత్,బండమీది నరసింహులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా.

**కత్తెర గుర్తుకు ఓటు వేయాలని గడపగడపకు ప్రచారం.**

**కాగజ్ ఘాట్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బాకారం శిల్పా నర్సింహారెడ్డి.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
సర్పంచ్ గా ఒక్క అవకాశం ఇవ్వండని, అభివృద్ధి చేసి చూపిస్తానని కాగజ్ ఘాట్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బాకారం శిల్పానర్సింహా రెడ్డి అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలి అని కాగజ్ ఘాట్ గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ బలపరిచిన కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బాకారం శిల్పా నర్సింహారెడ్డి సోమవారం నాయకులు, మద్దతు దారులతో కలిసి కత్తెర గుర్తుకు ఓటు... ప్రగతికి చోటు అంటూ ముమ్మరంగా గ్రామంలో ర్యాలీగా వెళ్తూ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడుతూ... గ్రామ సమస్యలు, ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిగా, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవలు అందిస్తానని స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో నిధులు విడుదల చేసి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తానని, పారిశుధ్య పనులను ఎప్పటిక ప్పుడు పరిశుభ్రంగా ఉంచుతానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకి చేరవేసేందుకు కృషి చేస్తానని, గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడపడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. కావున ఓటర్లంతా మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నిండు మనస్సుతో, చల్లని దీవెనలతో ఆదరించి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో గ్రామ స్థులు, సీపీఎం నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఇరుముడి పూజ విజయవంతం చేయండి.

**అన్నప్రసాదాలు అందించడానికి 55 వేల రూపాయలు ఆర్థిక సహాయం.**

**అన్నప్రసాద వితరణదాతలు బడంగ్ పెట్ మాజీ మున్సిపల్ చైర్మన్ సామ నరసింహ గౌడ్ కుటుంబ సభ్యులు.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామి ఇరుముడి పూజ కార్యక్రమం 18 తేదీన గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం గడ్డ మల్లయ్య గూడలో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి ఇరుముడి పూజ పోచమ్మ దేవాలయం వద్ద 18వ తేదీ గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభం కానున్న ఈ పూజకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని గడ్డ మల్లయ్య గూడ స్వాములు కోరారు. ఈ పూజా కార్యక్రమానికి అన్నప్రసాదాలు అందించడానికి బడంగ్ పేట్ మాజీ మున్సిపల్ చైర్మన్ సామ నరసింహ గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో 55 వేల రూపాయల అందించారు. ఈ కార్యక్రమంలో గడ్డ మల్లయ్య గూడ సన్నిధాన స్వాములు గురుస్వామి యరా వెంకటేష్, గురుస్వామి అచ్చన జంగయ్య, ఎడ్ల శంకరయ్య, గురుస్వామి అచ్చన శ్రీనివాస్, ఘంట స్వామి అచ్చన శ్రీశైలం, ఘంటసామి గౌర శివకుమార్, గంట స్వామి యారా శివకుమార్, కన్నె స్వాములు బొడ్డు భాషయ్య, యారా భాస్కర్, యారా సాయి లు పాల్గొన్నారు.

# గాంధారి చరిత్రలో స్వర్ణాక్షరాల విజయం



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థి రేణుక సంజు యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించి గాంధారి ప్రజల మనసులను గెలుచుకున్నారు. డబ్బు, ప్రలోభాలు, భయభ్రాంతుల రాజకీయాలకు చెక్ పెడుతూ గాంధారి ప్రజలు ఈసారి ఓ చరిత్రాత్మక తీర్పు ఇచ్చారు. ఎన్నో ఎన్నికల హడావుడి మధ్య, ఈసారి గాంధారి నేల నిశ్శబ్దంగా కానీ గట్టిగా తన నిర్ణయాన్ని ప్రకటించింది. ఇది బలంతో గెలిచిన విజయం కాదు, బంధంతో సాధించిన గెలుపు. ప్రలోభాలతో కాదు, ప్రజల విశ్వాసంతో నిలిచిన విజయ జెండా ఇది. ఈ విజయం ఒక్క వ్యక్తిదీ కాదు, ఒక్క కుటుంబానిదీ కాదు. ఇది గాంధారి ప్రజల స్వాభిమానానికి, ప్రజాస్వామ్య ధైర్యానికి వచ్చిన ఘన గెలుపు. నిన్నటి వరకు మాటలకే పరిమితమైన మార్పు, ఈరోజు ఓట్ల రూపంలో కనిపించింది. రాజకీయాల చీకటిలో వెలిగిన ఒక దీపంలా, ఓటు విలువను గుర్తు చేసిన తీర్పు ఇది. ఓటు అమ్ముడుపోతే భవిష్యత్తు బానిస అవుతుంది అనే సందేశాన్ని గాంధారి నేలే చరిత్రకు సాక్ష్యంగా నిలిపింది. ఈ ఘన విజయంతో గెలుపొందిన రేణుక సంజు యాదవ్ కు హృదయపూర్వక అభినందనలు. గెలిచిన వారికే కాదు, తలెత్తి ఓటు వేసిన ప్రతి గాంధారి పౌరుడికీ ఇది ఘన విజయం.

# విశ్రాంత ఉద్యోగుల క్రీడా పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే ధన్ పాల్






అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : రాష్ట్ర అభివృద్ధికి జీవితకాలం సేవలందించిన పెన్షనర్లను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిజామాబాద్ జిల్లా శాఖ ఆహ్వానం మేరకు అఖిల భారత పెన్షనర్స్ డే సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల క్రీడా పోటీల 2025 ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్లకు సంబంధించిన అనేక సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్‌లోనే ఉండగా, వాటి పరిష్కారంపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. పెన్షన్ల బకాయిలు, వైద్య సౌకర్యాలు, ఆరోగ్య బీమా, డి.ఏ. బకాయిలు వంటి మౌలిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. విశ్రాంత ఉద్యోగులు భిక్ష అడిగే స్థితికి కాకుండా, గౌరవప్రదమైన జీవితం గడపాల్సిన హక్కు ఉందని, ఆ హక్కుల కోసం ప్రతిపక్ష ఎమ్మెల్యేగా తాను అసెంబ్లీలోనూ, ప్రజల మధ్య ఉండి నిరంతరం పోరాడుతానని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజా కార్యక్రమాలకు పరిమితమై, పెన్షనర్ల వాస్తవ సమస్యలను పక్కన పెట్టడం దురదృష్టకరమని విమర్శించారు. ఆరోగ్యం, ఐక్యత, సామాజిక స్ఫూర్తిని పెంపొందించే ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ప్రశంసనీయం అయినప్పటికీ, వాటితో పాటు పెన్షనర్ల జీవన భద్రతకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సిందేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు, వివిధ శాఖల ప్రతినిధులు, క్రీడల్లో పాల్గొన్న పెన్షనర్స్ బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మీ బిడ్డగా వస్తున్న గ్రామ సర్పంచ్ గా ఆశీర్వదించండి.

**-బ్యాట్" గుర్తుపై వేసి గెలిపించండి.-పోచారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి పంది మాధవి కృపేష్.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
పోచారం గ్రామ బిడ్డగా గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న మీ అమూల్యమైన ఓటును క్యాట్ గుర్తుపై వేసి గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి పంది మాధవి కృపేష్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పంది మాధవి కృపేష్ గ్రామస్తులు తమ విలువైన ఓటును "బ్యాట్" గుర్తుపై వేసి గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో ఉంటూ రాజకీయంగా ఎన్నో సేవలను గ్రామ ప్రజలకు అందించాను. ఎంపీపీగా మండలానికి సేవలు అందించి ఇప్పుడు మీ ముందుకు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా, మీ గ్రామ బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆపదంటే ఆదుకునే వ్యక్తిగా అందరికీ అందుబాటులో ఉండే నన్ను ఆశీర్వదించండి అన్నారు. ఈ 17వ తేదీ న జరిగే ఎన్నికల సంఘ గ్రామంలో మీ విలువైన ఓటును బ్యాట్ గుర్తుపై వేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడండి అని తెలిపారు.

**సర్పంచ్ గా ఎన్నికైతే గ్రామ అభివృద్ధి కోసం నా ప్రణాళికలు.**



సొంత నిధులతో ప్రతి ఆడ బిడ్డ పెళ్ళికి 21 వేల రూపాయలు అందిస్తాను, గ్రామంలో త్రాగునీటితో అవసరాలు తీర్చడానికి సొంత నిధులతో ఉచిత వాటర్ ఫిల్టర్ ఏర్పాటు, సొంత నిధులతో ప్రతి కుటుంబానికి ఇన్సూరెన్స్ 5 లక్షల రూపాయల వరకు చేయిస్తానన్నారు. సొంత నిధులతో గ్రామంలో అంబులెన్స్ 24/7 సదుపాయం కల్పించుట, గడికోటలో మహిళలకు డ్వాక్రా భవనము పూర్తి చేయుట, గ్రామం పొల్యూషన్ తో సతమతమై క్యాన్సర్ కారకాలకు కారణమవుతున్న రైస్ మిల్లుల సమస్య పరిష్కరించుట, గ్రామానికి శాశ్వత బస్సు సౌకర్యం కల్పించక, గ్రామ ప్రజలందరికీ ప్రతినెల ఉచిత వైద్య క్యాంపు నిర్వహించడం, కాలుష్య రహిత పరిశ్రమలు ఏర్పాటు అలాగే ఉద్యోగ అవకాశాల కల్పన కోసం కృషి, నూతన కమిటీ సంఘాల నిర్మాణం, గడికోటలో ఓపెన్ జిమ్ ఏర్పాటు, నూతన గ్రంథాలయ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు

# అందుబాటులో ఉంటా ఆదరించండి.

**-ఉంగరం గుర్తుపై ఓటు వేసి గ్రామ అభివృద్ధికి సహకరించండి.**

**-భూ పోరాట కమిటీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా గుంటి స్వర్ణలతా రవి.**







అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా భూ పోరాట కమిటీ బలపరిచిన బుసు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గుంటి స్వర్ణలత రవి మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి ఆశీర్వదించాలని గ్రామస్తులను కోరారు. అలాగే 9వ వార్డు మెంబెర్ గా శ్రీకాంత్ రెడ్డిని గెలిపించాలని తెలిపారు. ఎలిమినేడు గ్రామంలో శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక భూ పోరాట కమిటీగా ఏర్పడి భూముల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్నము. ఈ పోరాటంలో భాగంగా ఎవరికో అధికారం ఇవ్వడం ఏమిటి మనమే ఎందుకు పోటీ చేయకూడదు అని ఉద్దేశంతో ఎన్నికలలో రైతుల కోసం, గ్రామ అభివృద్ధి కోసం పోటీ చేస్తున్నాము. గ్రామ సమస్యలను నా సమస్యగా, నా కుటుంబ సమస్యగా పరిష్కార దిశగా ప్రయత్నిస్తా అన్నారు.

**సర్పంచ్ గా ఎలిమినేడు గ్రామస్తులకు చేసే అభివృద్ధి.**

అలాగే భూ పరిహార విషయంలో గుంటలు తగ్గించిన వారికి డబ్బులు, ప్లాట్లు ఇప్పిస్తాం, ఎలిమినేడు ప్రభుత్వ పాఠశాలను మాడల్ స్కూల్ గా అభివృద్ధి చేయడం, 24 గంటలు ఎలిమినేడు గ్రామస్తులకు ఆక్సిజన్ తో కూడిన అంబులెన్స్ సేవలు ఏర్పాటు, ఊరిలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఇల్లు మంజూరు చేయించడం, బస్సు సౌకర్యాన్ని మెరుగుపరచడం, వివిధ కమిటీల ద్వారా చర్చించి గ్రామ రూపురేఖలు మార్చడం, గ్రామంలో ఉన్న కూరగాయల మార్కెట్ ను ఆధునికరించడం, గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు, విద్యార్థులకు లైబ్రరీ సదుపాయం, నిరుద్యోగ యువత కోసం రీడింగ్ హాల్ నిర్మాణం, గ్రామంలో ఇతర మౌలిక సదుపాయం కల్పించడంలో ముందుండి ఎవరికి ఎలాంటి పక్షపాత వైఖరి చూపకుండా గ్రామస్తులు అందరికీ ప్రతిక్షణం అందుబాటులో ఉండి సేవ చేస్తాం అన్నారు

# మూడవ విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో జరిగేలా చూడాలి

**. . పోలిస్ కమీషనర్ సాయి చైతన్య**

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించే విధంగా ఏర్పాట్లు చేయాలని నిజామాబాద్ పోలిస్ కమీషనర్ సాయి చైతన్య అధికారులను అదేశించారు. గ్రామపంచాయతీ ఎన్నికలు మూడవ విడత నిర్వహణపై ఆర్మూర్ ఎసీపీ కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ పోలీస్ అధికారులతో సీపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసంధర్బంగా పోలిస్ కమీషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని తూ.చా తప్పకుండా అమలు అయ్యేలా చూడాలన్నారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో గల సమస్యత్మకమైన,అతిసమస్యత్మకమైనటువంటి పోలింగ్ స్టేషను గుర్తించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ప్రతీ పోలింగ్ కేంద్రానికి నిర్దిష్ట దూరంలో మార్కింగ్ చేయించి , ప్రచారం , గుర్తులను ప్రదర్శించడం నివారించాలని అన్నారు. అవసరాన్ని బట్టి స్ట్రైకింగ్ ఫోర్స్ సేవలను వినియోగించుకొని గుంపులను చెదర గొట్టాలని అన్నారు. ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు, మద్యం, మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేకుండా అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. విలేజ్ పోలీసు అధికారులు (విపిఓ)ఆయా గ్రామలపై నిఘా ఉంచి, ముందస్తు సమాచారాన్ని సేకరించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలని అధికారులకు తెలియజేసారు. ఈ సమావేశంలో ఆర్మూర్ ఏ.సి.పి జె. వెంకటేశ్వర్ రెడ్డి , ఆర్మూర్ ఎస్.హెచ్.ఓ పి. సత్యనారాయణ గౌడ్ , ఆర్మూర్ రూరల్ సి. ఐ కె. శ్రీధర్ రెడ్డి , భీంగల్ సి. ఐ పి. సత్యనారాయణ గౌడ్ , బాల్కొండ ఎస్. ఐ కె. శైలేందర్ , నందిపేట్ ఎస్. ఐ జి. శ్యామ్ రాజ్ , వేల్పూర్ ఎస్. ఐ బి. సంజీవ్ , ఎస్. ఐ ముప్కాల్ కిరణ్ పాల్ , మెండోరా ఎస్. ఐ సుహాసిని , భీంగల్ ఎస్. ఐ కె. సందీప్ , మోర్తాడ్ ఎస్. ఐ బి. రాము , కమ్మర్ పల్లి ఎస్. ఐ జి. అనీల్ రెడ్డి , ఏర్గట్ల ఎస్. ఐ పి. రాజేశ్వర్ , మాక్లూర్ ఎస్. ఐ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# యాదాద్రిలో నేటి నుండి ధనుర్మాస ఉత్సవాలు

### స్వయంభు పంచ నారసింహ క్షేత్రంలో ప్రత్యేక పూజలు

### ఆలయ సమయ వేళలలో మార్పులు- ఆలయ ఈవో వెంకట్రావు

యాదగిరిగుట్ట డిసెంబర్ 15
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో నేటి నుండి వచ్చేనెల 14 వ తేదీ వరకు ఒక నెల రోజులపాటు ధనుర్మాస ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వెంకట్రావు, ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు తెలిపారు.ఉత్సవ కార్యక్రమం ప్రతిరోజు ఉదయం 4:30 నుండి 5:00 గంటల వరకు ఆలయ ముఖ మండపం పైన ఉత్తర భాగం హాలు నందు అమ్మవారిని వేంచేపు చేసి తిరుప్పావై కార్యక్రమం నిర్వహిస్తారు.ఉత్సవాలలో భాగంగా జనవరి 14 వ తేదీ రాత్రి 7:00 గంటలకు గోదా కళ్యాణం, 15 వ తేదీ ఉదయం 11:30 నిమిషాలకు ఓడిబియ్యం కార్యక్రమం నిర్వహిస్తారు.ధనుర్మాస ఉత్సవాలలో ప్రధాన ఆలయంలో నిత్యం నిర్వహింపబడు కైంకర్యాల ఆలయ సమయ వేళలో కూడా మార్పు చేశారు.ఉదయం 3:30 నిమిషాలకు సుప్రభాతం, 4:00 నుండి 4:30 వరకు తిరువారాధన, 4:30 నుండి 5:00 గంటల వరకు తిరుప్పావై సేవా కాలం, 5:00 గంటల నుండి 6:00 గంటల వరకు నివేదన చాత్మర,6:00 గంటల నుండి 7:00 గంటల వరకు నిజాబిభిషేకం,7:00 గంటల నుండి 7:45 వరకు సహస్రనామార్చన, 7:45 తర్వాత ధర్మ దర్శనములు ప్రారంభమవుతాయి, అలాగే నిత్య కైంకర్యములు యధావిధిగా నిర్వహింపబడతాయని తెలిపారు

## బోయిన్ పల్లి సర్పంచ్‌గా నల్ల మోహన్



బోయినపల్లి, డిసెంబర్ 15( – బోయిన్ పల్లి సర్పంచ్ గా నల్ల (గడీల )మోహన్ ఎన్నికల కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మోహన్ గతంలో వార్డ్ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అప్పటినుండి రాజకీయ ల వైపు మొగ్గుచూపుతూ కాంగ్రెస్ పార్టీలో చేరి కార్యకర్తగా పనిచేశారు. గ్రామంలో ప్రతి మనిషితో కలుపుగోలుతనాన్ని పాటిస్తూ తన లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రయత్నం చేశారు ఈ దశలోనే సర్పంచ్ ఎన్నికలు రావడంతో బీసీ అయినప్పటికీ జనరల్ స్థానంలో పోటీ చేసి గెలుపొందారు ఈ సందర్భంగా పలువురు ఆయన గెలుపుకు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

## వార్డ్ సభ్యునిగా గెలిచిన జర్నలిస్ట్ అతికం రాజశేఖర్ గౌడ్ కు సన్మానం



బోయినపల్లి, డిసెంబర్ 15 ,( – బోయిన్ పల్లి మండలంలోని బూరుపల్లి గ్రామంలో అతికం రాజశేఖర్ గౌడ్ పంచాయతీ 4 వార్డు సభ్యునిగా పోటీచేసి గెలుపొందారు. జర్నలిస్ట్ అతికం రాజశేఖర్ గౌడ్ ను మండలంలోని గుండన్న పల్లి లో ఎమ్మెల్సీగా పోటీ చేసిన ప్రొపెసర్ పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్ సోమవారం సన్మానించారు. జర్నలిస్ట్ గడ్డం తిరుపతి, పలువురు పాల్గొన్నారు.



## సర్పంచ్ గా బిట్ల సుదర్శన్ రెడ్డిని గెలిపించండి.

### కత్తెర గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టండి.

### దండుమైలారంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల విస్తృతంగా ప్రచారం.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఇబ్రహీంపట్నం మండలంలోని దండుమైలారం గ్రామంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బిట్ల సుదర్శన్ రెడ్డికి మద్దతుగా రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చ అధికార ప్రతినిధి నిట్టు శ్రీశైలం లు సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ప్రజలను ద్దేశించి మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ కత్తెర గుర్తుకు ఓటు వేసి బిట్ల సుదర్శన్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.
గత 15 సంవత్సరాలు ఆయన చేసిన అభివృద్ధి, బీఆర్ఎస్ హయంలో సంక్షేమ పథకాలు గుర్తు చేస్తూ... అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని, అలాగే స్థానిక నాయకుల అరాచకాలు, అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

## ధర్మరక్షణకై శ్రీ మార్కండేయ స్వామి దీక్ష

### -అఖిలభారత మార్కండేయ స్వామి దీక్ష కరపత్రాలు ఆవిష్కరించిన

### -భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

### -మార్కండేయ స్వామి జీవిత చరిత్ర లోకానికి ఆదర్శం



అక్షర విజేత గజ్వేల్:
ధర్మారక్షణకై, లోక కల్యానార్తం అఖిలభారత శ్రీ మార్కండేయ స్వామి దీక్షలు పద్మకులరత్న చిలుక నర్సప్ప గురుస్వామి ఆధ్వర్యంలో భారతదేశం అంతా మాలాధారణలు స్వీకరిస్తున్నారని వీటికి సంబందించిన కరపత్రాలు సోమవారం నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని పార్తివేశ్వర స్వామి దేవాలయంలో శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ నుండి మాస దీక్షలు ప్రారంభమై మార్కండేయ స్వామి జన్మదినం వచ్చే నెల 21వరకు కొనసాగుతాయన్నారు.ఈ దీక్షలకు స్త్రీలు, పురుషులు వయస్సు నియమ బేధం లేదని ఇట్టి దీక్షలు తల్లిదండ్రుల చేత గాని,పద్మ బ్రాహ్మణ పౌరోహితుని చేతగాని, దేవాలయంలో అర్చకుల చేతగాని, గురుస్వామి చేతగాని, మాలాధారణ దీక్షలు స్వీకరించాలన్నారు. మాలాధారణ దీక్ష స్వాములు ఒకరికి ఒకరు ఎదురైనపుడు జై జై మార్కండేయ అని పలకరించుకోవలెనని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా మార్కండేయ స్వామి జీవిత చరిత్రను తెలుసుకోవాలన్నారు. పద్మకులరత్న చిలుక నర్సప్ప స్వామి భారతదేశం అంతటా పర్యటిసూ మార్కండేయ జీవిత చరిత్రను తెలియజేస్తూ త్వరలో గజ్వేల్ పర్యటనకు రాబోతున్నారని తెలిపారు. చిలుక గురుస్వామి భక్తికి మెచ్చి పలుమార్లు రామకోటి సంస్థ ఘనంగా సన్మానించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్తివేశ్వరస్వామి దేవాలయం అధ్యక్షులు తుమ్మ శ్రీనివాస్, అమరవాది రమేష్, మెతుకు నర్సింలు, ప్రొద్దుటూరు భాస్కర్, చిలుముల నర్సింలు, బల్లి నాగరాజు ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల మహా ఉద్యమంలో భారీ నిరసన తెలిపిన వైసీపీ శ్రేణులు

### -కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త బుట్ట రేణుక సైన్యం

ఎమ్మిగనూరు డిసెంబర్ 15 న్యూస్
కర్నూలుప్రజల విద్యా%-%వైద్య హక్కులను కాపాడాలనే అచంచల సంకల్పంతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల మహా ఉద్యమంలో భాగంగా కర్నూలు జిల్లా కేంద్రంలో నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమం చరిత్రాత్మక ప్రజా ఉద్యమంగా నిలిచింది. వేలాది మంది ప్రజలు, పార్టీ శ్రేణులు, యువజనులు, విద్యార్థులు ఏకమై ఈ ఉద్యమాన్ని కోటి గళాల గర్జనగా మలిచారు.ఈ కార్యక్రమం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో, కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక నాయకత్వంలో అత్యంత ఘనంగా జరిగింది.
ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి జిల్లా కేంద్రానికి పార్టీ శ్రేణులు, యువజన విభాగ నేతలు, విద్యార్థి నాయకులు, బుట్టా రేణుకమ్మ సైన్యం భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రజల పక్షాన నిలబడి తమ నిరసన స్వరాన్నిబలంగావినిపించారు.ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో "ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రభుత్వమే నడపాలి పీపీపీ పి పి పి విధానం వద్దు" అంటూ నినాదాలు చేస్తూ, ప్రజల పన్నుల డబ్బుతో నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు చేతుల్లోకి అప్పగించే ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు.పీపీపీ (%ూబఎశ్రీఱఛ%ూతీఱఙ్ఞవ%ూఞఱతీఅవతీంష్ట్రఱజూ%) విధానం ద్వారా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను నడపాలన్న కూటమి టీడీపీ ప్రభుత్వ నిర్ణయం వైద్య విద్యను వాణిజ్య వస్తువుగా మార్చే ప్రమాదం ఉందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా హెచ్చరించింది. ఈ విధానం అమలైతే మెడికల్ సీట్ల ఫీజులు ఆకాశాన్ని తాకే ప్రమాదం ఉండటంతో పాటు, పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు వైద్య విద్యకలగానేమిగిలిపోతుందని నేతలు పేర్కొన్నారు.అదే విధంగా, పీపీపీ విధానం వల్ల ప్రభుత్వ నియంత్రణ పూర్తిగా తగ్గి, ప్రైవేటు సంస్థల లాభాలకే ప్రాధాన్యం పెరుగుతుందని, దీని ప్రభావంతో ప్రభుత్వ ఆసుపత్రులుబలహీనపడతాయని, ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో ప్రజలకు అందాల్సిన వైద్య సేవలు దూరమయ్యే పరిస్థితి తలెత్తుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా మాట్లాడిన బుట్టా రేణుక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని 17 ప్రభుత్వమెడికల్ ళాశాలలనురాష్ట్రవ్యాప్తంగాతీసుకువచ్చారని గుర్తు







చేశారు. గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, పేద విద్యార్థులకు వైద్య విద్యలో సమాన అవకాశాలు కల్పించడమే ఆ కళాశాలల ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.అలాంటి ప్రజాహిత కార్యక్రమాలను ప్రైవేటీకరణ దిశగా మళ్లించడం ప్రజలపై భారాన్ని మోపినట్లేనని, ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని కూటమి టీడీపీ ప్రభుత్వం తక్షణమేవెనక్కితీసుకోవాలని గట్టి హెచ్చరిక చేశారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడటమే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ధర్మమని, అవసరమైతే ఈ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారుప్రజల విద్యా%-%వైద్య హక్కుల పరిరక్షణ కోసం చేపట్టిన ఈ కోటి సంతకాల మహా ఉద్యమంకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నదని, ఈ పోరాటాన్ని విజయవంతం చేసే దిశగా పార్టీ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగుతున్నాయని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.ఈ కోటి సంతకాల మహా ఉద్యమంలో భాగంగా నిర్వహించిన కర్నూలు జిల్లా కేంద్ర నిరసన కార్యక్రమంలో ఎమ్మిగనూరునియోజకవర్గానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీరాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ కమిటీల సభ్యులు, అలాగే అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజల విద్యా%-%వైద్య హక్కుల పరిరక్షణకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ప్రజల పక్షాన నిలబడి పీపీపీ విధానానికి వ్యతిరేకంగా సాగిన ఈ ఉద్యమానికి వారు ఐక్యంగా సంఘీభావం తెలిపారు.
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

## ఇచ్చిన హామీలు నెరవేరుస్తా.

### -సర్పంచ్ అభ్యర్థిని రాచకొండ విష్ణువర్ధని శంకర్ గౌడ్.

భీంగల్ : నిజామాబాద్ జిల్లా.
నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం బడా భీంగల్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిని రాచకొండ విష్ణువర్ధని శంకర్ గౌడ్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ప్రచార సమయంలో మీడియాతో మాట్లాడుతూ బడా భీంగల్ గ్రామానికి మొన్నటి వరకు పలు సహాయ కార్యక్రమాలు చేశామని, సర్పంచ్ గా గెలవగానే బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. పేదలకు రేషన్ కార్డులు, పెన్షన్లు అందేలా చేస్తానని అన్నారు. ప్రజలు ఒకసారి ఆశీర్వదించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేరుస్తానని మీడియాతో తెలిపారు.



# శ్రీ పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం

**-తెలుగువారి కోసం పోరాడిన గొప్ప వ్యక్తి-ఆయన త్యాగం మనలో స్ఫూర్తి నింపాలి - ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు**

**-వెంకటనారాయణ బజార్ లో అమరజీవి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే**

**-శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**









కందుకూరు,

శ్రీ పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా సోమవారం కందుకూరులోని వెంకటనారాయణ బజార్ లో ఆయన విగ్రహానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కూటమి పార్టీల నేతలు సహా ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు మాట్లాడే వారి కోసం ఒక ప్రత్యేక రాష్ట్రం ఉండాలన్న లక్ష్యంతో, శ్రీ పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహారదీక్ష చేసి తన జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. అప్పట్లో మద్రాస్ రాష్ట్రంలో, తెలుగువారిని అనేక రకాలుగా అవమానించడాన్ని ఆయన తట్టుకోలేకపోయారని చెప్పారు. పొట్టి శ్రీరాములు త్యాగం మనందరిలో స్ఫూర్తి నింపాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆకాంక్షించారు. పొట్టి శ్రీరాములు ప్రాణం త్యాగం చేసిన రోజును, ఆత్మార్పణ దినంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రస్తుత మహోన్నత రాజధాని అమరావతిలో కూడా అతిపెద్ద పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు మురారి శెట్టి వెంకట సుబ్బారావు కొత్తూరు వెంకట సుధాకర్, కాకుమాని ప్రవీణ్, మురారిశెట్టి శ్రీకాంత్, మోదడుగు వెంకటేశ్వర్లు, కొత్త వెంకటేశ్వర్లు, ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, ఇన్నమూరి నరసింహం, గుర్రం అల్లూరయ్య, చీదెళ్ల వేణు, పబ్బిశెట్టి రాజా, సిరి శివ, వేముల శ్రీనివాసులు అప్పల మధు ఇసుకల మధు ఇస్కాల మురళి, మద్దాలి నాగరాజు, కనకర్లపూడి అవినాష్, పాదర్తి నారాయణ మురారిశెట్టి వెంకటేష్, బిజెపి నాయకులు ఘట్టమనేని హరిబాబు, వరప్రసాద్, పార్టీ నాయకులు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, పిడికిటి వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీను, బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీనివాసులు, షేక్ రూబీ, గడ్డం మాలకొండయ్య, ముచ్చు వేణు, భవనాసి వెంకటేశ్వర్లు గుమ్మా శివ, మచ్చ మనోహర్ పట్టణంలోని వార్డు అధ్యక్షులు, ఆర్యవైశ్య నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## దివంగత మాజీ ప్రధానమంత్రి వాజ్ పేయి విగ్రహావిష్కరణలో పాల్గొన్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు











నెల్లూరు, : నెల్లూరులో సోమవారం జరిగిన, దివంగత బిజెపి నేత, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, సత్య కుమార్ యాదవ్, ఇతర నేతలతో కలిసి ఎమ్మెల్యే నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సభలో ఎమ్మెల్యేను ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ వాజ్ పేయి తీసుకొచ్చిన సంస్కరణల వల్ల దేశఅభివృద్ధిలో అనేక మార్పులు వచ్చాయన్నారు. స్వర్ణ చతుర్భుజి పథకం ద్వారా జాతీయ రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన గొప్పవ్యక్తి అని కొనియాడారు. ప్రతిపక్షాలు కూడా వాజ్ పేయి పాలనను మెచ్చుకునేవారని, తన హాస్యచతురతతో విషయాన్ని చక్కగా వివరించేవారని అన్నారు. అలాంటి మహానేత విగ్రహాన్ని నెల్లూరులో ఆవిష్కరించటం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. అనేక సమావేశాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం, వాజ్ పేయి గొప్పతనం గురించి పదేపదే చెబుతుంటారని అన్నారు.

## గుడ్లూరులో అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి వేడుకలు



గుడ్లూరు,

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించి పెట్టినటువంటి అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతిని పురస్కరించుకొని గుడ్లూరు మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి గుడ్లూరు తహసిల్దార్ బాలకిషోర్ అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములుని ప్రతి తెలుగువాడు గుర్తించుకోవాలని ఆయన ప్రాణ త్యాగం ఫలితంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని తహసిల్దార్ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో గుడ్లూరు తహసిల్దార్ , రెవెన్యూ సిబ్బంది,తెలుగుదేశం పార్టీ నాయకులు మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ, పి ఏ సి ఎస్ చైర్మన్ దామా వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మేకపోతుల రాఘవులు, ఆర్యవైశ్య నాయకులు తుమ్మలపెంట కొండయ్య శెట్టి, ఇన్నమూరి గరటయ్య, మండల ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షుడు ఎయిర్టెల్ చిన్న, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు సన్నిశెట్టి గిరి, అన్నంగి చలపతి,ఆర్యవైశ్య పెద్దలు పాదర్తి సుబ్బారావు, గొల్ల రాజా, గుడ్లూరు మండల బీ జే పీ అధ్యక్షుడు ఇన్నమూరి. సుధాకర్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ కొత్తూరి. అనిష్,వైస్ ప్రెసిడెంట్ నూనె సాయి కిషోర్ గొల్ల అచ్యుతమణి, వి.లక్ష్మీనారాయణ, జలగం వరుణ్, మండల తెలుగు యువత అధ్యక్షులు చెన్నారెడ్డి మహేష్ తదితరులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గ్రామస్తులకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

## బాల్య వివాహ నిషేధ చట్టాలపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం.

కడియం : బాల్యవివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 అబ్బాయికి 21 సంవత్సరాల వయసు నిండకుండా వివాహం చేస్తే అది బాల్య వివాహం అవుతుందని, బాల్య వివాహాన్ని చేసినా, సహకరించినా, ప్రయత్నించినా వారిపై బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా లేదా రెండూ విధించడం జరుగుతుందని జిల్లా బాలల పరిరక్షణ విభాగం బాలల రక్షణాధికారి జి క్రాంతిలాల్ తెలిపారు. బాల్ వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తూర్పుగోదావరి జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో, కడియం మండలం కడియపులంక గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా క్రాంతిలాల్ మాట్లాడుతూ బాల్యవివాహం వద్దని, బాగా చదువుకోవాలని తెలిపారు. బాలలపై లైంగిక వేధింపుల నిర్మూలన వ్యతిరేక చట్టం -2012 గురించి వివరించారు. బాల్యవివాహాలు, బాలలపై వేధింపులు జరుగుతున్నట్టు తెలిస్తే 1098, 100, 112 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ ఎల్ఏడిసి టి మహేష్ మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. క్రాఫ్ట్ ఆర్గనైజేషన్ జిల్లా కోఆర్డినేటర్ బి రాజ్ కుమార్ మాట్లాడుతూ బాలల హక్కుల గురించి వివరించి, హక్కులను వినియోగించుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అసిస్టెంట్ ఎల్ఏడిసి జి ఉదయ్ కుమార్ విద్యార్థులతో బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ ను నిర్మించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో




డిఎల్ఎస్ఏ పిఎల్వి లు వై వెంకటేశ్వర రావు, ఎ సూర్యచంద్ర రావు, యండమూరి శ్రీనివాసరావు, పళ్ళ వెంకటగిరి, మహిళా సంరక్షణ కార్యదర్శి ఆర్ హిమ శైలజ, ప్రధానోపాధ్యాయులు కె జయలక్ష్మి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసవి వనిత క్లబ్ లెజండ్స్ ఆధ్వర్యంలో శ్రీ పొట్టిశ్రీరాములు 73 వవర్ధంతి కార్యక్రమం

**-నూతనంగా జంట్స్ వాసవి క్లబ్ సేవన్ లైన్స్ ఏర్పాటు**

కావలి,

సోమవారంరోజున శ్రీ పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా కావలి ఎంపీ రోడ్డులో ఉన్న అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహమునకు వాసవి వనిత లెజెండ్స్ కావలి క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. పై కార్యక్రమంలో %ఎ 205 ~ా% రీజియన్ చైర్ పర్సన్ అనుమాల శెట్టి కామాక్షి జోన్ చైర్ పర్సన్ పొత్తూరు అనంత లక్ష్మికుమారి,ప్రెసిడెంట్ దుగ్గిశెట్టి హేమలత, సెక్రెటరీ భవనాసి సువర్ణ, 2026 సంవత్సరమునకు ప్రెసిడెంట్ పానుగంటి జ్యోతి, సెక్రటరీ పెట్టు గాని సుధారాణి,భావన,బొగ్గవరపు శ్రీలక్ష్మి మరియు 2026 వ సంవత్సరంనకు డా. పాదర్తి నాగరాజు సహకారంతో నూతనంగా వాసవి క్లబ్ సేవసన్ లైన్స్ ప్రెసిడెంట్ గా శ్రీనివాసులు,కార్యదర్శి గా పెసల పవన్ , ట్రెజరర్ రాజా సుబ్బారావు మరియు శ్రీకాంత్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకువాసవి వనిత లెజెండ్స్,కావలి వారు ధన్యవాదాలుతెలిపారు




## పొట్టి శ్రీరాములు సేవలను కొనియాడిన ఎంపీడీవో

గుడ్లూరు,

అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఎంపీడీవో కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు తెలుగుజాతికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ప్రాణత్యాగంతో ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని, యావత్ తెలుగుజాతికి పొట్టిశ్రీరాములు నిత్యస్మరణీయులని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి సాయి ప్రియాంక, సిహెచ్ఓ సుబ్బారావు, ఏఓ కల్పన , డిప్యూటీ ఎంపీడీవోలు విజయభాస్కర్, లక్ష్మీలత, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ప్రహ్లాద, సాయి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు , నరేష్ ,రవి, మార్టిన్, తదితరులు పాల్గొన్నారు.



# నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ప్రాధాన్యం.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

**- దేశవ్యాప్తంగా యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ప్రాధాన్యం.- ఆంధ్ర ప్రదేశ్ లో ఇప్పటి వరకూ 1లక్షకు పైగా యువతకు శిక్షణ.**

**- ఏలూరు జిల్లాలో 54 నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలు. - ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు కేంద్ర మంత్రి సమాధానం.**

ఏలూరు/ఢిల్లీ, డిసెంబర్ 15: స్కిల్ ఇండియా మిషన్ ద్వారా యువత కోసం దేశవ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్ సహా దేశవ్యాప్తంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాల ఏర్పాటు వివరాలు కోరుతూ లోక్ సభలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. ?భారత ప్రభుత్వ స్కిల్ ఇండియా మిషన్ (%ూ×వీ%) కింద స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ(%మీూణజు%) పలు పథకాల ద్వారా ఈ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో, ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (%ూవీఖవ్%), జన శిక్షణ్ సంస్థాన్ (%జీూ%), నేషనల్ అప్రెంటిషిప్ ప్రమోషన్స్ స్కీం (%చీూూ%) మరియు క్రాఫ్ట్ మెన్ ట్రైనింగ్స్ స్కీమ్ (%జుూ%) అంటే వివిధ పథకాల కింద నైపుణ్యాభివృద్ధి కేంద్రాల విస్తృత నెట్వర్క్ ద్వారా



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో సహా అన్ని రాష్ట్రాల్లోనూ నైపుణ్య అభివృద్ధి శిక్షణ అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. భారత దేశంలోని యువత భవిష్యత్తులో పరిశ్రమలకు సంబంధించిన నైపుణ్యాలతో సర్వసన్నద్ధం అయ్యేలా చేయడం స్కిల్ ఇండియా మిషన్ (%ూ×వీ%) యొక్క ఉద్దేశ్యం అన్నారు. మారుమూల మరియు గ్రామీణ ప్రాంతాల్లో యువతకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. స్థానిక నైపుణ్య అవసరాలను గుర్తించడం మరియు గ్రామీణ ప్రాంతాల్లోని కేంద్రాలకు శిక్షణ లక్ష్యాలను కేటాయించడం కోసం జిల్లా నైపుణ్య కమిటీలు (%ణూజం%) ఏర్పాటు చేసినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. %ూవీఖవ్% కింద గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రభుత్వ విద్యాసంస్థల్లో నైపుణ్య కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు చెప్పిన మంత్రి, అదేవిధంగా భారత ప్రభుత్వం నుండి 100% గ్రాంట్ తో రిజిస్టర్ సొసైటీలు, ఎన్జీవోల ద్వారా లబ్ధిదారుని ఇంటి వద్దే అనధికార రీతిలో నైపుణ్య శిక్షణ అందించటం లక్ష్యంగా %జీూ% పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్లలో %ూవీఖవ్% కింద లక్షకు పైగా యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఏలూరు జిల్లాలో 54 నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలు పనిచేస్తున్నాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు.

# ఈ నెల 21న పోలియో ఆదివారం

**ప్రతిసారి రెండు చుక్కలు - పోలియోపై నిరంతర విజయం-ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా**

నంద్యాల, డిసెంబర్ 15 :-

జిల్లాలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి రెండు చుక్కల పోలియో వాక్సిన్ వేయించి, పోలియో వ్యాధిని శాశ్వతంగా నిర్మూలించాల్సిన బాధ్యతను అధికారులు సమర్థంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో పల్స్ పోలియో కార్యక్రమం సన్నాహకాలపై జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ%౫% జిల్లాలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలు మొత్తం 2,38,404 మంది ఉన్నారని తెలిపారు. వీరందరికీ పోలియో చుక్కలు అందించేందుకు జిల్లావ్యాప్తంగా 1,318 బూత్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందుకు 5,272 మంది సిబ్బందిని నియమించినట్లు వెల్లడించారు. ఈ నెల 21న ఆదివారం రోజున బూత్ స్థాయిలో పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, అనంతరం 22, 23 తేదీలలో ఇంటింటికి వెళ్లి మిగిలిపోయిన పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, సంత మార్కెట్లు వంటి జనసంచారం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ట్రాన్సిట్ పాయింట్లు (బూత్‌లు) ఏర్పాటు చేసి ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇటుక బట్టీలు, పరిశ్రమలు, వ్యవసాయ కూలీల పిల్లల కోసం మొబైల్ టీమ్‌ల ద్వారా పోలియో చుక్కలు వేయించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని లైన్ డిపార్ట్‌మెంట్లు సమన్వయంతో పని చేసి పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పోలియో చుక్కలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను కలెక్టర్




ఆవిష్కరించారుఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సి. సుదర్శన్ బాబు, డీసీహెచ్ఎస్ డాక్టర్ ఓ. లలిత, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రసన్న లక్ష్మి, డాక్టర్ శ్రీజ, డాక్టర్ శ్రీనివాసులు, అలాగే ఐసిడిఎస్, పంచాయతీరాజ్, విద్యుత్, విద్య, రవాణా తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర సాధనలో పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం - మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి**

నంద్యాల డిసెంబర్ 15 నంద్యాల ... తెలుగు ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు, ప్రత్యేక రాష్ట్రం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా, స్థానిక సంజీవనగర్ గేటులోని ఆయన విగ్రహానికి రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మరియు జిల్లా కలెక్టర్ రాజకుమారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే ఏకైక ధృఢ నిశ్చయంతో పొట్టి శ్రీరాములు గారు సుదీర్ఘ పోరాటం చేశారని కొనియాడారు. "పొట్టి శ్రీరాములు గారు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన త్యాగం మనందరిలో దేశభక్తిని, నిస్వార్థ సేవను నింపాలని. ఆయన కేవలం ఆంధ్ర రాష్ట్రం కోసం మాత్రమే పోరాడలేదని, దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు తన ఆత్మార్పణతోనే నాంది పలికారన్నారు. భారతదేశ చరిత్రలోనే ఒక భాషా సమూహం కోసం ప్రాణత్యాగం చేసిన మొట్టమొదటి



వ్యక్తి పొట్టి శ్రీరాములు గారు," అని తెలిపారు. శ్రీరాములు గారి దీక్ష మరియు త్యాగ ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి, తెలుగు మాట్లాడే ప్రజల కోసం మొట్టమొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చిందని మంత్రి గుర్తు చేశారు. ఈ చారిత్రక ఘట్టం దేశంలోని ఇతర భాషా సమూహాలకూ స్ఫూర్తినిచ్చి, భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్విభజనకు దారి తీసిందని ఆయన పేర్కొన్నారు. తెలుగు భాష, సంస్కృతి, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడటానికి పొట్టి శ్రీరాములు గారు చేసిన ఈ మహోన్నత త్యాగాన్ని ఎన్నటికీ మర్చిపోకూడదని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు. వారి ఆశయాలకు అనుగుణంగా, మన రాష్ట్రాన్ని



అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ మన తెలుగు రాష్ట్ర చరిత్రలో పొట్టి శ్రీరాములు గారి త్యాగం సువర్ణాక్షరాలతో లిఖించదగినదన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, అందరూ సమష్టిగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీవాణి , మున్సిపల్ కమిషనర్ శేషన్న , టీడీపీ నాయకులు బింగుమల్లె శ్యామ్ సుందర్ గుప్తా, పబ్బతి వేణు , చలం బాబు మరియు స్థానిక నాయకులు, అధికారులు, పలు ప్రజా సంఘాల ప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరజీవికి తమ నివాళులు అర్పించారు.

# అటల్ - మోదీ సుపరిపాలన యాత్ర

**-(అటల్ ఆశయం - మోదీతో సుసాధ్యం) బస్సు యాత్ర-గోడపత్రికలు ఆవిష్కరణ..**

రేపల్లె



భారతరత్న, మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి సందర్భంగా డిసెంబర్ 11 నుంచి 25 వరకు బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్త బస్సు యాత్ర పోస్టర్ ను రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ , టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు జక్కా శ్రీనివాసరావు... పట్టణ బిజెపి



అధ్యక్షుడు ఎం శివరాం ప్రసాద్ అన్న సాయి వరప్రసాద్ అగ్నికుల క్షత్రియ అభివృద్ధి కమిటీ కార్పొరేషన్ డైరెక్టర్ విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు కనకదుర్గమ్మ దేవస్థానం పాలకమండలి సభ్యులు జీవి నాగేశ్వరరావు పట్టణ టిడిపి అధ్యక్షులు మేక రామకృష్ణ , రేపల్లె నియోజకవర్గ జనసేన పార్టీ రేపల్లె నియోజకవర్గం కన్వీనర్ మత్తి భాస్కరరావు. కూటమి పార్టీల నాయకులు... తదితరులు ఆవిష్కరించి పాల్గొన్నారు.

## 10 కోట్ల 20 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న పెనుమూడి నుండి లంకెవాని దెబ్బ ఆర్ అండ్ బి రహదారికి మంత్రులు అనగాని.. పార్థసారథులు శంకుస్థాపన ..

రేపల్లె

రేపల్లె రూరల్ మండలం, రాజుకాల్వ వద్ద బాపట్ల జిల్లా ఇంచార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి తో కలిసి పెనుమూడి నుండి లంకెవానిదిబ్బ వరకు రూ. 10.20కోట్లతో నూతనంగా నిర్మించ నున్న. ఆర్ అండ్ బి రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి అనగాని సత్యప్రసాద్ . గత వైసీపీ పాలనలో అధ్వాన్నంగా ఉన్న గుంతల రహదారులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెనుమూడి పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. తక్షణమే స్పందించి పెనుమూడి నుండి లంకెవానిదిబ్బ వరకు బీటీ రోడ్డు మంజూరు చేయడమే అవసరమైన నిధులు



మంజూరు చేసిన సీఎం చంద్రబాబుకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రజలకు రోడ్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. అని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామలక్ష్మి తాసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో రవిబాబు పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ శాఖ అధికారులు . కృష్ణ పశ్చిమ డెల్టా సాగునీటి సంఘాల చైర్మన్ పి మురళీధర్ రావు టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు తిరిగి యువత నియోజకవర్గ కన్వీనర్ కొలసాని రాము.. అగ్నికుల క్షత్రియ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కే పాపారావు.. రాజు కాల్వ సర్పంచ్ తలసిల శ్రీనివాసరావు.. కూటమి నాయకులు పాల్గొన్నారు..

# డీగ్రీ కళాశాలకు సోంతభవనం ఏర్పాటు చేయాలి

**పాణ్యం ప్రభుత్వ డీగ్రీ కళాశాల కు 10 ఎకరాల భూమి ని ఏర్పాటు చేయాలి**

పాణ్యం మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పది ఎకరాల భుమిని నూతన బిల్డింగు మరియు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఈరోజు విద్యార్థి, యువజన సంఘాలు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ్ కుమారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ (అర్వీఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్, (ఎన్ ఎస్ యు ఐ) జిల్లా కార్యదర్శి ప్రతాప్, (ఎఐఎస్ ఎఫ్) జిల్లా కార్యదర్శి ఎర్రస్వామి, ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు నాగ సూరెంద్ర యారవ్ లు మాట్లడుతు స్థానిక పాణ్యం మండలంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి మూడు సంవత్సరాలు



అవుతున్నా ఇంత వరకు విద్యార్థులకు కనీస మౌలిక వసతులు,సౌకర్యాలు, తరగతి గదులు, ల్యాబ్లు ,విద్యార్థులకు టాయిలెట్లు త్రాగు నీరు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.డిగ్రీ కళాశాల కు స్కూల్ కు సంబందించిన నాలుగు తరగతి గదులు ఇచ్చారు అందులో క్లాస్ లు నిర్వహిస్తున్నారు అవి కూడా పైన పెచ్చులు ఊడి విద్యార్థుల మీద ఎప్పుడు పడతాయో అని భయం తో బిక్కుబిక్కు మంటు పాఠాలు వింటున్నారు అని అన్నారు.ఈ విషయంపై గత రెండు సంవత్సరాల నుండి %వీ=ూ%, జిల్లా పై , అధికారులకు తెలియజేసిన ఇంతవరకు ఏ అధికారి కూడా కళాశాలకు వసతులు కల్పించడం లేదు. విద్యార్థి సంఘల నాయకులు వాపోయారు.ఈరోజు విద్యార్థి సంఘాల అద్వర్యం లో జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది. పాణ్యం డీగ్రీ కళాశాల కు తక్షణమే సోంతభవనం ఏర్పాటు చేయాలని లేని పక్షంలో విద్యార్థులతో కలిసి ఉద్యమంన్ని ఉద్రిక్రిత చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు బాలక్రష్ణ నాయక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీహాస్టల్.పున.ప్రారంభించాలి. బిఎస్పీ డిమాండ్

**-ప్రజాదర్బార్ లో డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేసిన బీఎస్పీ, బి ఎస్ ఫ్ నాయకులు**

ఎమ్మిగనూరు డిసెంబర్ 15

ఎమ్మిగనూరు 6-10 ఎస్సీ హాస్టల్ తరగతులు పున ప్రారంభించాలిఅని బిఎస్పి నాయకులు సోమవారం ఎమ్మిగనూరు ప్రజా దర్బారులో డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. గత పది సంవత్సరాలనుండి ఎమ్మిగనూరు లోఎస్సీ.హాస్టల్ మూత పడింది అని అందువలన ఎమ్మిగనూరు మండల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని బి ఎస్ ఫ్ రాయలసీమ జోన్ ఇంచార్జ్ బొగ్గుల అనుమన్న పేర్కొన్నారు. ఎమ్మిగనూరు మండలం అధిక మొత్తం లో వలసలు ఉన్నందున విద్యార్థుల తల్లిదండ్రులు వలసలకు వెళ్లేటప్పుడు ఇంటిదగ్గర విద్యార్థులను ఒంటరిగా వదిలి వెళ్లడం ఇష్టం లేక వారి వెంట వలసలకుతీసుకువెళుతున్నారు అందువలన విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారుకావున విద్యార్థులు విద్యకు ఎటువంటి ఆటంకం కలగకుండా హాస్టల్లో ఉండి చదువుకుంటే బాగుంటుందని ఎమ్మిగనూరు మండలం లో ఉన్నటువంటి ప్రజలు కోరుతున్నారు. చాలామంది విద్యార్థులు ఎస్సీ హాస్టల్లో చదవి ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నారు అని అటువంటి హాస్టలు ఏ కారణంచేతనైనామూతపడినప్పటికీ తిరిగి పునః ప్రారంభించాలి అని ఎమ్మిగనూరు ప్రజా దర్బార్ లో బియస్పి మరియు బిఎస్ఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. విద్యార్థులు వలస బారిన పడకుండా చదువుకు మాత్రమేపరిమితమయ్యేలాగున ఎమ్మిగనూరు డిప్యూటీ తహసీల్దార్ చొరవ చూపించి ఇచ్చిన వినతిపత్రాన్ని ఉన్నత అధికారులకు చేరవేసి త్వరితగతిన ఎమ్మిగనూరు మండలంలో ఎస్సీ హాస్టల్ ను తిరిగి పునః ప్రారంభించాలని బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆంద్రి బంగారప్ప తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ట్రెజరర్ ఆరెకంటి బాలు,బీవీఫ్ ఎమ్మిగనూరు కన్వీనర్ వీరపోగు లక్ష్మన్న, బియస్పి గోనెగండ్ల మండల అధ్యక్షులు అరేకంటి రాజేష్ బిఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ఆదోని జిల్లా ఏర్పాటుకై మంత్రాలయంలో భారీ ర్యాలీ

మంత్రాలయం డిసెంబర్..15
మంత్రాలయం:మంత్రాలయంలో స్థానిక రాఘవేంద్ర సర్కిల్ నందు ఆదోని జిల్లా సాధన జేఏసీ కన్వీనర్ రామతీర్థం అంమ్రేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రిలే దీక్ష నాలుగవ రోజు కొనసాగుతుంది దీక్షకు వివిధ గ్రామాల నుంచి ప్రజలు పదుల సంఖ్యలో మద్దతు తెలిపారు, బీఎస్పీ పార్టీ నాయకులు దీక్షకు మద్దతుగా కూర్చున్నారు, భారీ ర్యాలీ ఏర్పాటు చేసి, అనంతరం సర్కిల్లో మానవహారం ఏర్పాటు చేశారు, గంటసేపు ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని నిరసనలు తెలిపారు, ఐదు నియోజకవర్గాల్లో ఉండే ఎమ్మెల్యేలు జిల్లా సాధించకపోతే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ బి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతంలో వలసలు నివారణ విద్యా, వైద్యం, ఉపాధి, పరిశ్రమలు పరిపాలన సౌలభ్యం వేదవతి, గుండ్రేవుల ఆర్డీఎస్ నిర్మాణం, జరగాలంటే వెనకబడ్డ ప్రాంతాలను జిల్లా గా చేస్తేనే జరుగుతుందని తెలిపారు. రీలే దీక్షకు మద్దతుగా కూర్చున్న వారు
బిఎస్పి జిల్లా అధ్యక్షులు జి సామెల్, బిఎస్పి బాయ్ చార్ రాష్ట్ర కన్వీనర్ బోయ రవికుమార్, టి యాకోబు పల్లెపాడు, ఎం చిన్న మహదేవ జాలవాడి, ఎం రాజు జాలవాడి, జి స్వామిదాసు జాలవాడి, ఎం సుదర్శన్ జాలవాడి, జి మనోహర్ జాలవాడి, బి లక్ష్మన్న జాలవాడి, బి నరసింహులు జాలవాడి, కే రఘు జాలవాడి, ఎం ఆనందు జాలవాడి, ఎం ఆనంద్ కంబలదిన్నె, తిమ్మప్ప కంబలదిన్నె, బి ప్రసంగి కంబలదిన్నె, వి బజారప్ప కంబలదిన్నె, బి జాన్ కంబలదిన్నె, సుధా మాలపల్లి, సి మగ్రి స్వామి పల్లెపాడు, రత్నం సుంకేశ్వరీ, ఎం భీమన్న జాలవాడి, బి హనుమన్న జాలవాడి, కే రాఘవ జాలవాడి..దీక్షకు మద్దతు ఇచ్చిన వారి పేర్లు రుద్రాక్షల దస్తగిరి బేడ బుడగ జంగం ఏపీ రాష్ట్ర



వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి, మంత్రాలయం దళిత సీనియర్ నాయకులు సుందర్రాజు, ప్రభుదాసు, కుమార్, యూత్ లీడర్ రాజు, బిఎస్ఎస్ జిల్లా కన్వీనర్ ప్రసన్న కుమార్, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకుడు భీమన్నా, మాల మహానాడు ఉసేని, బిఎస్ఎస్ మండల అధ్యక్షుడు సుగురు రాజేష్, పొనకల దీన్నే గ్రామ మాజీ సర్పంచ్ మునెప్ప. వివిధ గ్రామ ప్రజలు జయన్న, దావీదు, కాలేబు, లక్ష్మన్న, నరసింహారావు, విజయుడు, తదితరులు సంఘీభావం తెలిపారు.

# మేజర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలి....సిపిఐ

వెల్దుర్తి
వెల్దుర్తి:వెల్దుర్తి సర్పంచ్ మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇలా మధ్య సమన్వయ లోపంతో మరియు రాజకీయాలు జోక్యం పక్కన పెట్టి చిన్నపాటి వేతనాలతో చమటోడ్చి పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఏడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం వల్ల కుటుంబాన్ని పోషించడానికి ఎంతో ఇబ్బందికరంగా ఉంటుంది. కావున రాజకీయాలు పక్కన పెట్టి పారిశుద్ధ్య కార్మికులను ఆదుకోవాలని వారన్నారు పారిశుద్ధ్య పని చేసే వాళ్ళందరూ ఎస్సీ కులానికి చెందిన వాళ్లు




కాబట్టి రానున్న క్రిస్మస్ పండగ సందర్భంగా ఏడు నెలలు వేతనాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు పారిశుద్ధ్య కార్మికులు పని చేయకపోతే వెల్దుర్తిలో త్రాగునీరు లేక , వీధి దీపాలు వెలగక , వార్డులలో చెత్త చెదారాలతో నిండి అ శుభ్రంగా మారి ప్రజలు అనారోగ్య పాలు అవుతారు తక్షణమే పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో పారిశుద్ధ్య కార్మికులను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణ పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు సిపిఐ మండల నాయకులు డి రాజు వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడడం జరిగింది.

# స్క్రబ్ డైపర్స్ వ్యాధి ఒక జూ నోటిక్ వ్యాధి..

### - ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదు..

### - తెనాలి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఇరుగుల అన్నపూర్ణ..

తెనాలి 15 12. 25డాక్టర్ ఇరుగుల అన్నపూర్ణ తెనాలి ఉప జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని స్క్రబ్ డైపర్స్ వ్యాధి గురించి మాట్లాడుతూ ఇది ఒక జూనోటిక్ వ్యాధి అని ఓరియంషియా సుశుగముషి అను పేడ పురుగుబ్యాక్టీరియా వల్ల కలుగుతుందని శరీరంపై నల్ల మచ్చలతో కూడిన తగులు జ్వరం తలనొప్పి వణుకు కండరాల నొప్పుల్లాంటి లక్షణాలు కనబడతాయని సకాలంలో గుర్తించకపోతే శాస సంబంధిత వ్యాధులకు దారి తీస్తుందని ఇలాంటి లక్షణాలు కనబడిన వెంటనే దగ్గరలోని అభివృద్ధి సిబ్బందిని గాని లేదా ఆరోగ్య కేంద్రానికి గాని సందర్శించి చికిత్స తీసుకోవాలని ఆరోగ్య కేంద్రాలలో దీనికి సంబంధించిన చికిత్స అందుబాటులో ఉందని సంబంధిత వ్యాధి నిర్ధారణ పెద్ద పరీక్ష బీజీహెచ్ లో మాత్రమే అందుబాటులో ఉందని ఆందోళన చెందవలసిన అవసరం లేదని సకాలంలో గుర్తించి చికిత్స చేస్తే ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చునని ఈ క్రింది సూచనలు పాటించవలెను
పగలు పొలాలు, పచ్చిక బయలు అడవి ప్రాంతాల్లోకి వెళ్లినట్లయితే



పూర్తి దుస్తులు ధరించాలి దోమతెరలు వాడవలెను ఇంట్లో పాత మంచాలు ఫర్నిచర్ సందుల్లో కీటకాలు జొరబడే అవకాశం ఉన్నందున వాటి సుప్రపర్చుకోవలెను పొలాలు అడవి ప్రాంతాల నుండి వచ్చిన తరువాత శరీరంపై ఏమైనా ఎర్రని లేదా నల్లని మచ్చలు ఉన్నట్లయితే పరిశీలించండి అధిక జ్వరము తలనొప్పి శరీరమును శరీరంపై నల్లని దద్దుర్లు ఉంటే వెంటనే డాక్టర్లు సంప్రదించండి గడ్డి పొదలపై నేలపై నేరుగా కూర్చోవడం పడుకోవడం మానండి చెత్త పాడుపడిన ప్రజలు ప్రాంతాలలో ఎక్కువసేపు ఉండరాదు చిన్నపురుగు కాటు అని నిర్లక్ష్యం చేయవద్దు డాక్టర్ సూచనలు లేకుండా మందులు తీసుకోవద్దు

# అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు..
# - రెవిన్యూ మంత్రి సత్య ప్రసాద్

రేపల్లె..
రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర రెవిన్యూ స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ మాత్యులు అనగానే సకూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర రెవిన్యూ స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ మాత్యులు అనగాని సత్య ప్రసాద్ అన్నారు.. సోమవారం సాయంత్రం రేపల్లె నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మంత్రి సత్య ప్రసాద్ మాట్లాడుతూ గత 16 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు వైసిపి ప్రభుత్వం సోషల్ మీడియా ద్వారా చేస్తున్న తప్పుడు ప్రచారాలను టిడిపి కార్యకర్తలు నాయకులు తిప్పి




కొట్టాలన్నారు.. 16 నెలల్లో మనం చేసిన అభివృద్ధి సంక్షేమం సూపర్ సిక్స్ ఇతర సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించాలన్నారు..రేపల్లె రూరల్ మండలం రాజుకాల్వ వద్ద 10.20 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న పెనుమూడి - లంకెవానిదిబ్బ ఆర్ అండ్ బి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్ , కొలుసు పార్థసారథి పాల్గొన్నారు.. రేపల్లె రూరల్ లంకెవానిదిబ్బ గ్రామంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ అండ్ వీఆర్వో సంస్థ సంయుక్త సహకారంతో నిర్మితమవుతున్న 39 పీఎం ఏవై గృహాలకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.. దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన యానాదుల సామాజిక సభా మందిరం ప్రారంభోత్సవంలో మంత్రులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 2026 జూన్ నాటికి పేద వర్గాలకు ఇల్లు నిర్మించి ఇవ్వటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

### - రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

రేపల్లె న్యూస్ ప్రతినిధి.. 15 12. 25 2026 జూన్ నాటికి రాష్ట్రంలో పేద వర్గాలకు ఇల్లు నిర్మించి ఇవ్వటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సమాచార గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.. సోమవారం రేపల్లె నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి పార్థసారథి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో కేవలం ఐదు సంవత్సరాల కాలంలో మూడు లక్షలు ఇల్లు మాత్రమే నిర్మించింది అని వేద మధ్యతరగతి కుటుంబాలను సర్వ నాశనం చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు ఈ 16 నెలల కాలంలో ఇప్పటివరకు మూడు లక్షల గృహాలు నిర్మించడం జరిగిందని రానున్న ఆరునెలల్లో మరో 8 లేదా తొమ్మిది లక్షలు గృహాలు నిర్మించి వేద వర్గాలకు కలలను సహకారం చేసే దిశలో ప్రభుత్వం పని చేస్తూ ఉన్నదని అన్నారు.. ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి సంక్షేమం ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తమ ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయటమే కాకుండా అన్ని రంగాలలో ప్రగతి పదములుతమ ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయటమే కాకుండా అన్ని రంగాలలో ప్రగతి పదములో రాష్ట్రం అభివృద్ధి చెందే విధంగా చంద్రబాబు నాయకత్వంలో పనిచేస్తున్నామన్నారు రాష్ట్రం అభివృద్ధి చెందే విధంగా చంద్రబాబు నాయకత్వంలో పనిచేస్తున్నామన్నారు.. అసంపూర్తిగా నిలిచిపోయిన




కూడా టిట్కో గృహాలను కూడా జూన్ 2026 నాటికి పూర్తి చేసి సంబంధిత లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని మంత్రి సందర్భంగా తెలిపారు.. అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్న సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు.

# అఖండ-2 సినిమా చూసిన పరిటాల కుటుంబం

**కుటుంబ సభ్యులతో కలిసి సినిమా వీక్షించిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్....**
**సినిమాలో బాలకృష్ణ ఉగ్రరూపం చూపించారు....**
**తెలుగు సినిమా చరిత్రలో ఇది ఒక మైలురాయిగా నిలిచిపోతుందన్న సునీత, శ్రీరామ్....**

అనంతపురం
అనంతపురం:అఖండ-2 సినిమాలో బాలకృష్ణ నటన చాలా అద్భుతంగా ఉందని, ఇది సినీ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. సోమవారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి వారు అఖండ-2 సినిమా వీక్షించారు. అనంతపురం నగరంలోని శాంతి థియేటర్లో ఈ సినిమాని చూశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్



మాట్లాడుతూ అభిమానుల అంచనాలకు మించి ఈ సినిమాను దర్శకుడు బోయపాటి తీశారన్నారు. అఖండ-1 కంటే ఇది భారీ విజయం సాధిస్తుందన్నారు. ఇందులో బాలకృష్ణ నట ఉగ్రరూపం ఎలా ఉంటుందో చూపించారన్నారు. సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను కూడా ఈ సినిమాలో చాలా అద్భుతంగా చూపించారన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి సినిమా చూడటం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఇలాంటి నటన ఒక బాలకృష్ణకు మాత్రమే సొంతమని సునీత, శ్రీరామ్ అన్నారు.

# యుటిఎఫ్ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం మృతికి ఘన నివాళులు..




రేపల్లె. 12. 25.లిసమాజం కోసం ఎర్రజెండా ఉద్యమాల్లో కష్టజీవులు కోసం పనిచేసిన ఏవిపీకే.సుబ్రహ్మణ్యం సంతాపసభ ఆయన స్ఫూర్తితో ప్రజా ఉద్యమాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మికులు పాల్గొనాలని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య పిలుపునిచ్చారు.. లి నగరం మండలం యుటిఎఫ్ సీనియర్ నాయకులు, సీపీఎం సభ్యులు ఏవిపికి సుబ్రహ్మణ్యం సంతాపసభ నగరంలో సిపిఎం నగరం మండల కార్యదర్శి కొప్పుల.గోపి అధ్యక్షతన జరిగింది. ముందుగా సుబ్రహ్మణ్యం చిత్రపటానికి పలువురు పూలమాలవేసి,మౌనం పాటించి నివాళులు తెలిపారు,ముందుగా సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో పనిచేస్తూ కార్మిక, ఉపాధ్యాయ,ఉద్యోగ సమస్యలపై ఆరోగ్యం సహకరించిన అంతకాలం అంకితభావంతో పనిచేశారని, సమాజంలో చాలామంది పుడతారు చనిపోతారు కానీ ప్రజలకోసం తన జీవితంలో ఎర్రజెండా బాటన కొద్దిమంది మాత్రమే త్యాగాలు చేస్తూ ప్రజల కోసం నిలబడుతున్నారని,ఉన్నతమైన ఆశయాలు కోసం పనిచేస్తున్నారు అని అన్నారు,సమాజ శ్రేయసుకోసం ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మిక, సిపిఎం ఉద్యమంలో భాగస్వామ్యం ఆయనా సుబ్రహ్మణ్యం కి ఘనమైన నివాళులు అని వారు ఆశించిన సమ సమాజాన్ని స్థాపించడం కోసం భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ సంతాపసభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.మణిలాల్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు కే.సాయి ప్రసాద్,చెరుకుపల్లి మండలం ఎంఇఓ టి.నవీన్ కుమార్,సిఐటియు నగరం మండలం అధ్యక్షులు ఎం.చంద్రరావు,అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కే.ఝాన్సీ,నాయకులు ఎన్.కృష్ణకుమారి,ప్రజాసంఘాల నాయకులు పి.మనోజ్,కేవీ.లక్ష్మణరావు, జి.నాగరాజు, పి.నాగమల్లేశ్వరరావు,డి.అగస్టీన్,కె. రమేష్, కుటుంబ సభ్యులు,నగరం ముఠా,రిక్షా, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ విశిష్టత తెలుసుకోవాలి:-

### -కులభేదాలు లేని హిందూ సమాజం నిర్మాణం కావాలి:-

రేపల్లె
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాల నుండిన సందర్భంగా అడవులదీవి శివాలయం ప్రాంగణంలో హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అయోధ్య రామాలయ యంత్ర సమర్పకులు అన్నదానం చిదంబర శాస్త్రి అనుగ్రహ భాషణం చేస్తూ హిందూ ధర్మం యొక్క విశిష్టతను అందరికీ తెలియజేస్తూ మతమార్పిడి జరగకుండా హిందూ ధర్మ రక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు హిందువులలో ఐక్యతను సాధిస్తూ కుల భేదాలు లేని హిందూ సమాజం నిర్మాణం కావాలని వారు అన్నారు ఈ కార్యక్రమానికి నందిపాటి



సాంబశివరావు స్వామి అధ్యక్షత వహించారుఈ కార్యక్రమంలో గుంటూరు విభాగ్ ప్రచారక్ గౌతమ్ జి జిల్లా కార్యవాహ వరికూటి శివగోపి భౌతిక ప్రముఖ్ యస్ నరేంద్ర జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు,యల్లావుల అంకమ్మరావు, మోర్ల కృష్ణ ప్రసాద్ వంకాయల కనకదుర్గ శొంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు